
HMDA & RERA Approved
కాసా త్రయంబక్, గుండ్ల పోచంపల్లి, కొంపల్లి
Casa Traimbak, Gundla Pochampally, Kompally,Hyd
2 & 3 Bed room flats are ready to occupy
Corporate Office: 2nd Floor, Green tech Square, Kavuri Hills, Hyderabad
Ph No: +91 89824 38982


# కరపత్రం

SINCE 2014

మంగళవారం ఫిబ్రవరి 11 2025 సంపుటి :0 సంచిక : 120 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4


## పరీక్షలే సర్వస్వం కాదు..
## మనం రోబోలం కూడా కాదు

- పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
- బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
- తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
- పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ



2 లో

## అర్చకుడు రంగరాజన్‌కు
# సీఎం రేవంత్ రెడ్డి ఫోన్

చిలుకూరు బాలజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి రంగరాజన్‌కు ఫోన్ చేసి పరామర్శించారు.

2 లో



## 50వేల కంటే ఎక్కువ ఓట్లతో రేవంత్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా: కేటీఆర్

- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. కొండగల్ శాసనసభ్యత్వానికి రేవంత్ రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పోటీ చేయాలన్నారు.

2 లో



## రైతులకు గుడ్ న్యూస్..
# రైతు భరోసా నిధులు విడుదల

- రైతు భరోసా పథకం కింద 2025, ఫిబ్రవరి 10న రూ. 2,223 కోట్ల నిధులు విడుదల.
- రెండు ఎకరాల వరకు భూమి ఉన్న 17 లక్షల మంది రైతులకు లబ్ధి.
- మొత్తం 34,75,994 మంది రైతుల ఖాతాలో నిధుల జమ.
- ఎకరానికి రూ.15,000 పంట పెట్టుబడి సాయం అందిస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ.
- ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రూ.12,000 సాయం అందిస్తోంది ప్రభుత్వం.
- విడతల వారీగా రైతుల ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియ కొనసాగింపు.




హైదరాబాద్: రైతులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పంట పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా స్కీమ్ నిధులను విడుదల చేసింది. విడతల వారీగా రైతు భరోసా నిధులు విడుదల చేస్తోన్న ప్రభుత్వం.. తాజాగా రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు 2025, ఫిబ్రవరి 10న 2 వేల 223 కోట్ల నిధులు రిలీజ్ చేసింది. తొలి విడతలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులకు నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే.
రెండు దశల్లో కలిపి ఇప్పటి వరకు మొత్తం 34 లక్షల 75వేల 994 మంది రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. రైతు భరోసా నిధులు విడుదల కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా కింద రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఎకరాకు రూ.15 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా.. రూ.15 వేలు కాకుండా రూ.12 వేల ఆర్థిక సహాయం చేస్తోంది. ఈ క్రమంలోనే వచ్చే సీజన్?కు సంబంధించిన నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది.

## రంగరాజన్‌పై దాడి దుర్మార్గమైన చర్య : కేటీఆర్

- భద్రత కల్పించాలని డిమాండ్
- నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి
- రంగరాజన్ కుటుంబానికి భద్రత కల్పించాలి
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి





2 లో

## ఏ వర్గాన్ని కదిలించినా కళ్లల్లో కన్నీళ్లే కనిపిస్తున్నయ్ : హరీశ్‌రావు


- హరీశ్ రావు ఆవేదన - కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- ఆర్ఎంపీ, పీఎంపీల ధర్నాలో హరీశ్ రావు
- తెలంగాణలో ప్రతి వర్గం కష్టాల్లో ఉందని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు అన్నారు.
- ఆర్ఎంపీ, పీఎంపీల ధర్నాలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని ఆరోపించారు.
- ఎన్నికల ముందు బాండ్ పేపర్ల మీద హామీలు ఇచ్చి, ఇప్పుడు వాటిని మర్చిపోయారని విమర్శించారు.
- రాహుల్, సోనియా హామీలు ఏమయ్యాయి?
- కాంగ్రెస్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పేరుతో హామీలు ఇచ్చిందని హరీశ్ రావు గుర్తు చేశారు.
- రేవంత్ రెడ్డికి 11 సార్లు ఢిల్లీకి వెళ్లినా అపాయింట్‌మెంట్ దొరకలేదని ఎద్దేవా చేశారు.

2 లో



తెలంగాణలో ఏ వర్గాన్ని కదిలించినా కళ్లల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరాపార్క్, ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ప్రజలు హామీలు నమ్మడం లేదని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన్రు.. రాహుల్ గాంధీని తీసుకు వచ్చి హామిలిప్పించారన్నారు. సోనియా గాంధీతో లెటర్లు రాయించారని.. ఇప్పుడు హామీలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. 11 సార్లు ఢిల్లీ పోయినా రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ దొరకని పరిస్థితి నెలకొందన్నారు. పోతున్నడు వస్తున్నడు కానీ.. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ రేవంత్‌కు లేదన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ స్పందించి ఆర్ఎంపీ, పీఎంపీలకు సహా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.
ఆనాడు దాడులు లేవు.. కేసులు లేవు..
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాడులు లేవు, కేసులు లేవని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఏ రాత్రి ఎవరు వస్తరో.. ఎట్ల అరెస్టులు చేస్తరో తెలయని పరిస్థితి ఉందన్నారు.

## తెలంగాణలో భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్.. మండుతున్న ఎండలే కారణం..!



తెలంగాణ విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో 16వేల మెగావాట్లకు చేరువైంది. గత ఏడాది మార్చి 8న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్‌ను అధిగమించినట్లు విద్యుత్‌శాఖ ప్రకటించింది.

2 లో

## ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో.. కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉంది : కవిత



ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో.. కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది.. కానీ సరిగ్గా పనిచేయదన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదు? అంటూ ప్రశ్నించారు. జగిత్యాలలో కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారని.. స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదు ? ప్రశ్నించారు.

2 లో

# సంపాదకీయం

అరేబియన్ తీరాన అక్షర కెరటాలు

జనవరి 22 నుంచి 26 వరకు కేరళ లిటరరీ ఫెస్టివల్ కోళికోడ్ (కాలికట్) నగరంలో సముద్రపు ఒడ్డున జరిగింది. ఈ ఉత్సవాన్ని ప్రముఖ మలయాళీ ప్రచురణకర్తలు డి.సి. బుక్స్ గత ఎనిమిదేళ్ళుగా నిర్వహిస్తున్నారు. ఈసారి అతిథి దేశంగా ఫ్రాన్స్‌ను ఆహ్వానించారు. సాహిత్యోత్సవంతో పాటుగా తొలిసారిగా ఈ ఏడాది ప్రచురణకర్తల సమావేశం (పబ్లిషర్ కాన్‌క్లేవ్) కూడా రెండు రోజుల పాటు ఏర్పాటు చేశారు. వారి ఆహ్వానం మేరకు, 'ఎలమి' ప్రచురణల నిర్వాహకురాలిగా నేను హాజరయ్యాను.

లిట్ ఫెస్ట్ అంటే%-% దేశీ విదేశీ రచయితలను, సాహిత్య కారులను, ప్రచురణకర్తలను, పాఠకులను కొన్ని రోజుల పాటు ఒక చోటకు తెచ్చే పుస్తకాల జాతర. పుస్తకాల అట్టల పైన పేరుగా మాత్రమే తెలిసిన రచయితలను పలకరించే అవకాశం ఇక్కడ కలుగుతుంది. ఎప్పటెప్పటి నుంచో తమ రచనల ద్వారా సోషల్ మీడియాలో 'ఫ్రెండ్స్'గా మారిన వారిని మొదటిసారి ఆలింగనం చేసు కునే అవకాశాన్ని ఇస్తుంది. తాజాగా అచ్చైన పుస్తకాలను ప్రమోట్ చేసుకోడానికి ఇవి మంచి వేదికలు. కోటలు, హొటళ్ళు, ఐటీ పార్కులు, బీచులు %-% ఇలా రకరకాల ప్రాంగణాల్లో జరుగుతూ వేలల్లో, లక్షల్లో వచ్చే సందర్శకులని ఆకర్షిస్తాయి ఈ లిటరరీ ఫెస్టివల్స్. పుస్తకాలంటే ప్రాణం పెట్టే వారి సంఖ్య మరీ తక్కువేమీ కాదన్న సంగతిని గుర్తు చేస్తాయి. అన్ని లిటరరీ ఫెస్ట్‌లూ ఒకేలా అనిపించినా, ఆ హంగూ హడావిడీ కాస్త ఇబ్బంది కలిగించినా, ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ప్రతి ఫెస్ట్‌కూ ఏదో ఒక ప్రత్యేకత ఉంది. 2012 నుంచి హైదరాబాద్, బెంగళూరు, జైపూర్ వంటి లిట్ ఫెస్టులకు వెళ్ళడం మామూలైపోయిన నన్ను ఈ కేరళ సాహిత్య ఉత్సవం కొన్ని విషయాల్లో అబ్బురపరిచింది.

"ఆసియాలో రెండో అతి పెద్ద లిటరరీ ఫెస్ట్" అన్న టాగ్‌లైన్‌కు తగినట్టే ఈ ఉత్సవానికి ఈ ఏడాది దాదాపు ఆరు లక్షల మంది సందర్శకులు వచ్చారు. అరేబియన్ సముద్రం ఒడ్డున ఇంతమంది సాహిత్యంలో పడిమునకలు వేయడాన్ని చూస్తే మనసు నిండిపోయింది. కేరళలో 1940లలో జరిగిన గ్రంథాలయోద్యమం వల్ల ఆ రాష్ట్రంలో పుస్తక పఠనం బల పడింది. ఇప్పుడు సామాన్యుల నుంచి సెలబ్రిటీల దాకా అందరూ పుస్తకాల పురుగులే. అందుకే అంతమంది జనం!

నన్ను బాగా ఆశ్చర్యపరచిన, ఆకట్టుకున్న విషయం మాత్రం అత్యధిక సెషన్లు మలయాళ భాష లోనే ఉండడం. మలయాళీ రచయితలకూ, పాఠకులకే ఇక్కడ పెద్ద పీట వేశారు. బుక్ స్టాల్?లో కూడా 70 శాతం వరకూ మలయాళీ పుస్తకాలే ఉన్నాయి. పోస్టర్లు, పాంపెట్లు, వేదికల పేర్లు... ఇలా అన్ని చోట్లా మలయాళానిదే హవా! ఆఖరుకి అతిథులుగా వెళ్ళిన మాకు ఇచ్చిన గిఫ్ట్ హాంపర్‌లో కూడా ఇతర గిఫ్టులతో పాటు ఒక మలయాళంలో ఉన్న కాలెండరు, వార పత్రిక ఇచ్చారు.

ఇలాంటి సాహిత్య ఉత్సవాలకు విదేశీ రచయితలు రావడం పరిపాటే! ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందు కున్నవారిని పిలుస్తారు. కేరళ లిట్ ఫెస్ట్‌కు జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, బల్గేరియా దేశాల నుంచి రచయితలతోపాటు, వారిని ఆంగ్లంలోకి అనువదించిన వారూ వచ్చారు. అంతేగాక ఆ రచయితలు రాసిన పుస్తకాల మలయాళ అనువాదాలను ఈ సభల్లో వారి సమక్షంలోనే విడుదల చేయడం గొప్పగా అనిపించింది. భారతీయ భాషల్లోకి విదేశీ రచనలు అనువాదం అవ్వడమే అరుదు. అలాంటిది ఆ రచయిత సమక్షంలోనే అనువాదం ఆవిష్కరణ జరగటం ఇంకా అపురూపం.

ఈ ఫెస్టివల్?లో భాగంగా 'ఫ్రెంచ్ ఇన్‌స్టిట్యూట్ ఇన్ ఇండియా', 'ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫీసు' సంయు క్తంగా రెండు రోజులపాటు ప్రచురణ కర్తల సమావేశాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ఇండియాలో ఫ్రెంచ్ రాయబారి హెచ్.ఈ. థియరీ మథౌబీ ప్రముఖ కవి, రచయిత కె. సచ్చిదానందన్‌బీ బుక్ బ్రహ్మ వ్యవ స్థాపకులు సతీష్ చప్పరికె అతిథు లుగా వచ్చారు. ఫ్రాన్స్ నుంచి గల్లీమార్డ్ వంటి పెద్ద సంస్థలు, లిటరరీ ఏజెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, మరాఠీ, ఇంగ్లీష్ భాషల ప్రచురణకర్తలు కూడా పాల్గొన్నారు.మన దేశంలో పుస్తకాలకు, అను వాదాలకు ఎలాంటి మార్కెట్ ఉందన్న దానిపై ఈ సమావేశాల్లో చర్చ జరిగింది. ఇతర దక్షిణాది భాషలతో పోల్చుకుంటే తెలుగులో అమ్మకాలు తక్కువ గానే ఉన్నాయి. పుస్తకాల డిస్ట్రిబ్యూషన్ సమస్యలను దాదాపు అందరూ ప్రస్తావించినా ఒక్కో భాషలో ఆ సమస్యల తీవ్రత ఒక్కోలా ఉన్నది అనిపించింది. ప్రచురితమైన పుస్తకాలకు ఐ.ఎస్.బీ.ఎన్ కోడ్ ఉపయోగించకపోవడం వల్ల అసలు ఎన్ని పుస్తకాలు వెలువడుతున్నాయి అన్నది లెక్కలకు అందడం లేదు. అలానే, రచయితలకు ప్రచురణకర్తలకు మధ్య సరైన రాతపూర్వక అగ్రిమెంట్లు లేకపోవడంవల్ల అనువాదాలు చేయించేటప్పుడు వచ్చే గందరగోళాలు ప్రస్తావనకు వచ్చాయి.ఫ్రాన్స్ వారు తమ దేశంలో పుస్తకాలు, అనువాద రచనల పరిస్థితి ఎలా ఉందో చెప్పుకొచ్చారు. మనతో పోల్చుకుంటే వారిది ఎక్కువ ఆర్గనైజ్డ్ మార్కెట్ అనిపించింది. ఉదాహరణకి%-% అక్కడ సెకండ్ హాండ్ పుస్తకాల అమ్మకాలు ఎంత పెద్ద మార్కెట్టో లెక్కలతో సహా చూపించారు. (ఇండియాలో పాత పుస్తకాల షాపుల విషయంలో ఇలాంటి గణాంకాలు అసాధ్యం.) వాళ్ళ పుస్తకాల అమ్మకాల సంఖ్య కూడా ఆశాజనకంగా ఉంది. ముఖ్యంగా అనువాద పుస్తకాలకు కూడా మార్కెట్ బాగుందని చెప్పారు.తెలుగు నుంచి ఫ్రెంచ్?లోకి అనువాదాలు వెళ్ళాలన్నా, అక్కడ నుంచి ఇక్కడకి అనువాదాలు రావాలన్నా మనం %-% వ్యక్తులుగా, సంస్థలుగా %-% చేయవలసిన పనులు, గమనించు కోవాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి.రచయితలు తమ పుస్తకాలను ప్రచురణకు ఇచ్చేటప్పుడు రాతపూర్వక అగ్రిమెంట్లు ఉండేటట్టు చూసుకోవాలి. వాటిలో తమ రచనల అనువాద హక్కులకు ఆయా ప్రచురణకర్తలు ప్రాతినిధ్యం వహించేలా అనుమతి ఇస్తే తెలుగు రచనలను ఇలాంటి వేదికలపైకి తీసుకువెళ్ళి మాట్లాడ్డానికి వీలవుతుంది. లిటరరీ ఫిక్షన్ ప్రచురించే ఫ్రెంచ్ ప్రచురణకర్తలు తమ పాఠకులకు తెలియని కొత్త రచయితను ప్రచురణకు ఎంచుకు నేటప్పుడు వారి కథలను కాకుండా నవలలనే ఎంచుకుంటా మని చెప్పారు. నవలల తోపాటు మహిళల జీవితాలను ప్రతిబింబించే ఆత్మకథనాలపై కూడా ఆసక్తి చూపారు. బాల సాహిత్యం (ముఖ్యంగా బొమ్మల పుస్తకాలు), యంగ్ అడల్ట్ ఫిక్షన్ కూడా వారు తీసుకోడానికి ఇష్టపడుతున్నారు.

## అర్చకుడు రంగరాజన్‌కు

# సీఎం రేవంత్ రెడ్డి ఫోన్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు రంగరాజన్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. ఘటనపై ఆరా తీసిన సీఎం.. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. రంగరాజన్‌పై దాడిని ఖండించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన పూజారిపై జరిగిన దాడిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై దాడి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో దాడులకు స్థానం లేదన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ దాడిని తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో..
## కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉంది : కవిత

మొదటిపేజీ తరువాయి

బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమేనన్నారు.

బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని.. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదరన్నారు. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని.. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలని.. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని.. కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. బీసీల సంఖ్యను తక్కువ చూపించడం శోచనీయమన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించారని.. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు ? అంటూ నిలదీశారు.

420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని.. ఎండిపోయిన పొలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారన్నారు. ఎండిన పంటపొలాలను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కేసీఆర్‌పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని.. రైతులను నీళ్లించే తెలివి లేదంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఆడపిల్లలు స్కూటీలు ఇస్తామన్నారని.. మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని.. తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అర్హులకు వెంటనే ఇండ్లు ఇవ్వాల్సిందేనన్నారు. రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదు ? మండిపడ్డారు. రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదని.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారన్నారు. అయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదని.. ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్

## తెలంగాణలో భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్..
# మండుతున్న ఎండలే కారణం..!

మొదటిపేజీ తరువాయి

ఈ నెల 7న నమోదైన 15,920 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చిన విషయం తెలిసిందే. వేసవి, యాసంగి పంటల ప్రభావంతో విద్యుత్‌కు డిమాండ్ భారీగా పెరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. విద్యుత్‌కు డిమాండ్ ఇలాగే కొనసాగితే.. 17వేల మెగావాట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. అయితే, డిమాండ్ పెరిగినా అవసరమైన మేరకు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

డిమాండ్ దృష్ట్యా రేపు విద్యుత్ సంస్థల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించనున్నారు. డిమాండ్ మేరకు విద్యుత్‌ను సరఫరా చేస్తామన్నారు. ఇదిలా ఉండగా.. తెలంగాణవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగానే నమోదవుతున్నాయి. ఫిబ్రవరిలోనే వేసవి తరహాలోనే ఎండలు మండుతున్నాయి. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో పాటు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెరుగుతున్నది. యాసంగి పంటలతో పాటు పరిశ్రమల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగింది. దానికి తోడు గృహవినియోగం సైతం భారీగా పెరిగిపోతుందని విద్యుత్‌శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే రికార్డు స్థాయిలో విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

# పరీక్షలే సర్వస్వం కాదు..
# మనం రోబోలం కూడా కాదు

మొదటిపేజీ తరువాయి

తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఢిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను

చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

## రంగరాజన్‌పై దాడి
## దుర్మార్గమైన చర్య : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పూర్తిగా క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితికి.. రంజరాజన్‌పై ఈ దాడి ఘటన నిలువెత్తు నిదర్శనమంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల దాడికి గురైన చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌ను ఆయన నివాసానికి వెళ్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరులో రెండు రోజుల కిందట సీఎస్ రంగరాజన్‌పై దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు.

దాడి చేసిన వారు ఏ ముసుగులో ఉన్నా, ఏ ఎజెండాతో ఇలాంటి దారుణానికి ఒడిగట్టినా, వారిని ఉక్కుపాదంతో అణచివేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. భగవంతుని సేవలో నిమగ్నమైన రంగరాజన్ కుటుంబ సభ్యులకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, ఇక రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. చిలుకూరు బాలాజీకి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు ఉన్నారని, స్వామివారి సేవలో నిమగ్నమైన కుటుంబాన్ని అవమానించడం అంటే అది దేవుడినే అవమానించినట్టేనని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

నిందితులందరినీ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, రంగరాజన్ కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయి భద్రత కల్పించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగరాజన్ కుటుంబ సభ్యులకు తాము పూర్తిస్థాయిలో అండగా ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, వీ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, బాల్క సుమన్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పార్టీ నాయకులు ఉన్నారు.

## ఏ వర్గాన్ని కదిలించినా కళ్లల్లో
## కన్నీళ్లే కనిపిస్తున్నయ్ : హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

ఆర్ఎంపీలను పోలీసులను పెట్టి వేధిస్తున్నారని.. ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారని.. కేసులు పెట్టి బతుకు దెరువు లేకుండా చేస్తున్నారన్నారు. ఆర్ఎంపీలను రోడ్ల మీదకు తెచ్చారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య మంత్రి తక్షణం స్పందించి ఆర్ఎంపీలపై కేసులు పెట్టకుండా చూడాలని, ఎన్నికల హామీలో చెప్పినట్లు ట్రైనింగ్ ఇప్పించాలని, సర్టిఫికెట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో శిక్షణ ఇప్పించే ప్రయత్నం చేస్తే.. కొందరు స్టేలు తెచ్చారన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు కూడా ట్రైనింగ్ స్టార్ట్ చేసే ప్రయత్నం చేస్తే, స్టేలు తెచ్చారన్నారు. స్టేలు తెచ్చినా మేం మీ బతుకు దెరువు ఎక్కడా ఆపలేదన్నారు. ఆర్ఎంపీలు, ఎంపీలపై కేసులు పెట్టలేదని.. పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పలేదన్నారు.కాంగ్రెస్ వచ్చాక అందరి బతుకులు రోడ్డున పడ్డయ్..కాంగ్రెస్ వచ్చాక అందరి బతుకులు రోడ్డున పడ్డాయని హరీశ్‌రావు ఆరోపించారు. గీత కార్మికుల పొట్ట కొడుతున్నరు. అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, చివరకు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. మొదటి హామీ మహాలక్ష్మి, చివరి హామీ పింఛన్లు దిక్కు లేదని.. రైతు రుణమాఫీ మీద ఏ ఊర్లకైనా పోదాం చర్చిద్దామన్నారు. ఇవ్వాల్సింది రూ.45వేల కోట్లు అని.. ఇస్తానన్నది 31 అని.. ఇచ్చినా అని చెబుతున్నది 21.. ఇచ్చింది రూ.15-రూ.16వేల కోట్లు మాత్రమేనన్నారు.

రుణమాఫీ ఓ మోసమని.. రూ.15-16వేల కోట్లు ఎట్ల ఇచ్చిండంటే.. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టి రూ.8వేల కోట్లు, రుణమాఫీకి ఇచ్చిండని మండిపడ్డారు. రెండు నెలల పింఛన్ 2వేల కోట్లు ఎగ్గొట్టి, రుణమాఫీకి ఇచ్చిండని.. కేసీఆర్ ఇచ్చే బతుకమ్మ, రంజాన్, క్రిస్టమస్ చీరెలు వెయ్యి కోట్లు ఎగ్గొట్టి, రుణమాఫీకి మలిపిండన్నారు. కేసీఆర్ ఇచ్చే న్యూట్రీషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు బంద్ పెట్టిండని.. అందులో రెండు వేల కోట్లు.. పిల్లల ఫీజు రియింబర్స్ మెంట్ కూడా ఎగ్గొట్టిండు. రూ.2500 కోట్లు రుణమాఫీల కలిపిండని విమర్శించారు. ఇట్ల కోతలు కోసిండు రుణమాఫీలో కలిపిండంటూ హరీశ్‌రావు మండిపడ్డారు.

## 50వేల కంటే ఎక్కువ ఓట్లతో రేవంత్ గెలిస్తే
## రాజకీయ సన్యాసం తీసుకుంటా: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

కొడంగల్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. కొండగల్ శాసనసభ్యత్వానికి రేవంత్ రాజీనామా చేసి ఉప ఎన్నికలో పోటీ చేయాలన్నారు. ఉప ఎన్నికలో తాము ప్రచారం చేయమని చెప్పారు. ఫలితాల్లో రేవంత్ 50వేల కంటే తక్కువ మెజార్టీతోనే గెలుస్తారని తెలిపారు. 50వేల కంటే ఎక్కువ ఓట్లతో గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ వెల్లడించారు. అంతకుముందు కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు."రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు.

# నిచ్చెన మెట్ల సమాజం వాదులకు మింగుడు పడని రంగ రాజన్

శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్

- దళితుడిని భుజాలపై మోసిన బ్రాహ్మణుడిపై దాడి
- రామ రాజ్యం కాదు హిందుత్వం పేరుతో "డ్రామా రాజ్యం"
- ఈ హిందూ వ్యతిరేక సంస్థ అధ్యక్షుడు వీర రాఘవరెడ్డి ఒక సంఘ విద్రోహి
- ఈ డ్రామా రాజ్యం హిందూ వ్యతిరేక శక్తుల జేబు సంస్థ




మొన్న గురువారం చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధానార్చకులు శ్రీ రంగ రాజన్ గారిపై కొందరు దుండగులు దాడి చేసారు.రంగరాజన్ గారు ఉన్నత పదవులు వదలుకుని ధర్మ సేవలో జీవితం గడుపుతున్న మహాత్ముడు.అతడిపై దాడి ధర్మంపై దాడి.రామరాజ్యం పేరుతో ఓ ఇరవై మంది ఒక డ్రెస్ కోడ్ తో వచ్చి నిస్వార్థ దైవ సేవకుడిని అవమాన పరిచారు. వారిపై దేవాలయ కమిటీ పోలీస్ ఫిర్యాదు చేసింది. పోలీసులు మహిళలతో సహా కొందరిని అరెస్టు కూడా చేసారు.ఈ దుర్మార్గ డ్రామా రాజ్యం అధ్యక్షుడు వీర రాఘవ రెడ్డి అనే ఒక అప్రజాస్వామిక వాది.ఈ రామరాజ్యం ఏమిటి? ఈ అరాచక చర్య ఏమిటి? అని చర్చ మొదలయ్యింది.స్వర్గీయ కాన్షీరాం గారు ప్రతిపాదించిన నిచ్చెన మెట్ల సమాజ చిత్రణలో బ్రాహ్మణులు పైన, క్రింద శూద్రులు ఉన్నారు.అది కేవలం ఒక సూత్రీకరణ మాత్రమే. ముస్లిం మొగలాయిల పాలనలో, క్రైస్తవ ఆంగ్లేయుల పాలనలో ఈ సమాజ విభజనను మొదలుపెట్టి ఈ అనాచారాన్ని స్థిరీకరించారు.ఈ అంటరానితనాన్ని అనాచారం పెంచి పోషించారు.దీన్ని పట్టుకొని వేలాడుతూ కుహనా మేధావులు బతికేస్తున్నారు.సనాతన ధర్మ కాంతులు ప్రజ్వరిల్లుతుంటే అశాంతి వాదులు తట్టుకోలేకపోతున్నారు.కాలక్రమంలో ఈ అనాచారం అంటరాని తనంగా పరిణమించింది. ఈ అంటరాని తనం హిందూ సమాజానికి ఒక శాపం. ఇది ఒక పాపం.ఈ అంటరాని తనాన్ని రూపుమాపాల్సిన భాధ్యత లేని విచ్చిన్న వాదులు ఈ అనాచారాన్ని మరింత ప్రోత్సహిస్తూ వచ్చారు.నిజమైన హిందువులు ఈ అంటరాని తనాన్ని ఎప్పుడూ పాటించలేదు. పాటించిన వారికి నిజమైన హిందుత్వ విశాలత్వం లేనట్టే.అన్ని వర్గాల్లో అన్ని కులాల్లో మేధావులున్నారు.ఆధ్యాత్మిక వాదులున్నారు.ఇక్కడ కుల ప్రస్తావన అనవసరం.



కానీ రంగరాజన్ ప్రస్తావనతో చెప్పాల్సివస్తున్నది.ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లా,ఊట్కూర్ మండలం బిజ్వార్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ అంబాత్రయ క్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ స్వామిని తన భుజాలపై మోసిన శ్రీ రంగ రాజన్ గారిపై కక్ష పెంచుకున్న హిందూ వ్యతిరేకులు రంగ రాజన్ సమతా భావాన్ని ఓర్చుకోలేక పోయారు.ఎందుకంటే శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి జన్మతః నిమ్న కులస్తుడు. తన సాధనతో బ్రాహ్మణుడయ్యాడు.అందుకే వారిని తన భుజాలపై మోస్తూ బాలాజీ మందిరానికి తీసుకెళ్లాడు.నిచ్చెన మెట్ల సమాజం అనే భావన రాజకీయ సిద్ధాంతం మాత్రమే.అది హిందుత్వ భావన కాదు.కొత్తగా ఈ రామరాజ్యం పేరుతో ఒక డ్రామా కంపనీ ఆ మహానుభావుడిని వారి ఇంటిలోనే గెరావ్ చేసి అవమాన పరిచారు.శ్రీ రంగ రాజన్ గారిని బలవంతంగా కూర్చోబెట్టి ఓ రెండు మంత్రాలు చదివి, అర్థం పర్థం లేని ఓ రెండు చట్ట సెక్షన్ల ను చెప్పి రంగ రాజన్ గారిని ఇబ్బందికి గురి చేసారు.ఈ సంఘటన క్షమించరానిదని విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి శ్రీ రావినూతల శశిధర్ గారు అన్నారు.రంగరాజన్ గారిపై జరిగిన దాడిని ఖండిస్తూ కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి స్పందించారు. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు. వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారని ఆయన కొనియాడారు. అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం,బాధాకరం, దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు.ఇక రెడీ మేడ్ కమ్యూనిస్టు పక్ష విమర్శకుడు శ్రీ తెలకపల్లి రవి గారు ఈ దాడిపై ఊగిసలాట వ్యాఖ్యలు చేశాడు.ఇక కమ్యూనిస్టు బాకా పత్రిక ఒకటి ఈ దాడిని ఖండిస్తూ ఇది సంఘ్ పరివార్ చర్య అని రాతలు రాసింది.ఈ హిందూ వ్యతిరేక కమ్యూనిస్టు థింక్ టాంక్ సన్నాయి నొక్కుల స్టేట్ మెంట్లతో ఇది ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ అంటూ హిందూ జీహాదీ లంటూ పాత రాగం పాడుతున్నారు.హిందుత్వం, సనాతన ధర్మం ఇలా ఎప్పుడూ అరాచక శక్తులను ప్రోత్సహించదంటూ శ్రీ రావినూతల శశిధర్ గారన్నారు.ఈ అరాచక డ్రామరాజ్యం వెనుక కొన్ని హిందూ వ్యతిరేక శక్తులున్నాయని వినపడుతున్నదని అన్నారు.ఇంతటి మహాత్ముడు శ్రీ రంగరాజన్ పై దాడి చేసినంత మాత్రాన వారి గొప్పదనం తగ్గదని శ్రీ శశిధర్ గారు అన్నారు రంగరాజన్ పై దాడిని అన్ని ప్రజాస్వామిక శక్తులు ఖండిస్తున్నాయి.కేవలం కమ్యూనిస్టు ప్రభావిత వ్యక్తులు కొందరు ఈ సంఘటన తీవ్రతను పలచన చేయాలని చూస్తున్న విషయం స్పష్టంగా తెలిసిపోతున్నది.

# కోరుట్లలో అక్రమ కట్టడాలు



ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

- యధేచ్చగా అక్రమ కట్టడం
- వేడుక చూస్తున్న అధికారులు

కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆనుకొని ఉన్న ప్రైవేట్ స్థలంలో అందరూ చూస్తుండగా, బహిరంగంగా భయం లేకుండా నాలాను కబ్జా చేస్తూ నిర్మాణం చేపట్టిన వైనం వెలుగులోకి ఆలస్యంగా వచ్చింది.కొంతమంది కబ్జాకోరులు, అధికారుల అండదండలతో ఈ పనులు చేపట్టినట్టు స్పష్టంగా తెలుస్తున్నది.దీని పై తగినచర్య తొందరగా తీసుకొని అక్రమ నిర్మాణం ను తొలగించాలని ఆసుపత్రి ఏరియా వాసులు కోరుతున్నారు.

## - పైసా పేఖో తమాషా దేఖో

కోరుట్ల లో మున్సిపాలిటీ పాలన మున్సిపాలిటీ చెత్త కుప్పలా మారింది.హై వే లో దర్జాగా అక్రమ నిర్మాణాలు జరిగినా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న టౌన్ ప్లానింగ్ అధికారులు.కమీషనర్ కు ఫిర్యాదు చేస్తే, అధికారులను పంపి తనిఖీలు చేయిస్తానని మొక్కు బడి జవాబులు తప్ప చర్యలు శూన్యం.కమీషనర్ గారు కమీషన్ ఎర్నర్ గా మారాడని కోరుట్లలో ప్రజలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు.
డబ్బులు వెదజల్లితే మున్సిపల్ ఆఫీస్ ను కబ్జా చేసినా సరే అనే రీతిలో మున్సిపాలన సాగుతున్నది.పైరవీకారుల రాజ్యం,సిండికేట్ల రాజ్యం యధేచ్చగా కొనసాగుతున్నది.రండి బాబూ రండి...డబ్బులు ఇవ్వండి నచ్చిన కబ్జా చేసుకోండి.

"కొనే వాళ్లుంటే రండి బాబూ, అమ్ముడుపోవడానికి మేము సిద్ధం" అంటూ మున్సిపల్ ఆఫీస్ ముందు బోర్డ్ తగిలించి పెడితే బాగుంటుందని కోరుట్ల జనం కోరుతున్నారు.
అంతా మా ఇష్టం అంతా మా ఇష్టం ఎడా పెడా ఏం చేసినా అడిగేదెవడ్రా మా ఇష్టం చెడా మడా చెలరేగినా చెప్పేదెవడ్రా మా ఇష్టం...అంటూ కౌరవుడు సినిమా పాటను కమీషనర్ గారితో కలిసి మున్సిపల్ సిబ్బంది పాడుకుంటూ డాన్సులేస్తున్నారు.మంచితరుణం మించిన దొరకదు.

రండి బాబూ రండి..
పైసా పేఖో తమాషా దేఖో

# ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవు

**కరపత్రం న్యూస్ కోరుట్ల: ఫిబ్రవరి10**

మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని బేకరీ, స్వీట్ హౌస్ పర్మిట్ రూమ్ మరియు పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమారుగా 16000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మున్సిపల్ సిబ్బంది జగదీష్, రాజు పాల్గొన్నారు. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలపడం జరిగింది.వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను దుకాణాల వద్దనే తడి, పొడి, హానికారక చెత్తగా వేరు చేసి షాపు వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు స్వయంగా అందించాలని తెలియజేశారు

# లక్ష్మీ గణపతిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు.

**కరపత్రం న్యూస్ గన్నేరువరం:పీబ్రవరి 09**

మండలంలోని సుప్రసిద్ధ పారవేళ్ళ లక్ష్మీ గణపతి ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మాజీ ప్యాక్స్ చైర్మన్ అల్వాల కోటి లు లక్ష్మీ గణపతిని దర్శించుకున్నారు. వీరి కి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి మెమోటో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆలయంలో మౌలిక వసతుల ఏర్పాటు లో భాగంగా స్టీల్ రైలింగ్ నిర్మాణం ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ , శ్రీనివాసరావు ల భాగస్వామ్యంలో సొంత ఖర్చులతో చేయించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్టీల్ రైలింగ్ నిర్మాణానికి సహకరించిన కవ్వంపల్లి సత్యనారాయణ, తుమ్మనపెల్లి శ్రీనివాస్ రావులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బద్దం తిరుపతి రెడ్డి , వైస్ చైర్మన్ అల్వాల కోటి , పాలకవర్గ సభ్యులు పోతు రాజమల్లు, చెక్కిళ్ల మల్లయ్య, ఎల్లాల ముత్యంరెడ్డి, పీచు మల్లారెడ్డి,మరియు చెన్నాడి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన ఇళ్లస్థలాల ప్రక్రియను వెంటనే చేపట్టాలని సీపీఐ ప్రదర్శన-ధర్నా

**కరపత్రం రాజమండ్రి పిబ్రవరి 10:**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇల్లు లేని పేదవారికి నగరాలు, పట్నాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల , ఇస్తామని కేబనెట్ లో ప్రకటించి కమిటీ వేశారని కానీ అ ప్రక్రియ వేగవంత చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు డిమాండ్ చేశారు
సోమవారము ఉదయం రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఇల్లు లేని పేదలు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అంతకముందు పేదలు ప్రదర్శన నిర్వహించారు అనంతరం సబ్ కలెక్టర్ 1550 అర్జీలు అందించారు
ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ప్రభుత్వం మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించి హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో పేదలకు నగరాల్లో సెంటు స్థలం, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు ఇళ్ల పట్టాలు ఇవ్వడం




జరిగిందని, అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదని చూపలేదు అన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారు, ఈ మొత్తం ఏమాత్రం నిర్మాణానికి సరిపోక ఇంటి నిర్మాణం పూర్తి చేయలేకపోయారు అర్జీదారులు, సిపిఐ ప్రభుత్వ సమయంలోనే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేసిందన్నారు, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు గారు నగరాల్లో నగరాల్లో రెండు సెంట్లు స్థలం గ్రామాల్లో మూడు సెంట్లు తో పాటు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని ప్రకటించడం సానుకూలమైన ప్రకటన . కూటమి ప్రభుత్వం ఆచరణలో స్థలాల కేటాయింపులు చేసి నేడు పెరిగిన సిమెంటు, ఇటుక, ఇనుము, కంకరు, తదితర సామాగ్రి ధరల దృష్టిలో ఉంచుకొని నిర్మాణ వ్యయాన్ని 5 లక్షలకు రూ/ పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేశారు .
లేని పక్షంలో ఇళ్ల స్థలాల అందోళన ఉద్రుదం చేపడతామని హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు సహాయ కార్యదర్శి సప్ప రమణ, టౌన్ కార్యవర్గ సభ్యులు ఎస్ నౌరుజీ, పి లావణ్య, టి నాగేశ్వరరావు, కె శ్రీనివాస్, ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి పి త్రిమూర్తులు కొండపర్తి రామకృష్ణ జట్ల సంఘము అధికారబాడి దేముడు బాబు అప్పళ్ళ నాయుడు, వెంకటరావు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ గుర్తింపు కార్డుల కోసం టాపింగ్ టెస్ట్.

**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి, ఫిబ్రవరి 10.**

సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మికుల సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ సోమవారం ప్రభుత్వ గుర్తింపు కార్డుల కోసం టాపింగ్ టెస్టును నిర్వహించినట్లు సుభాష్ గౌడ్ తెలిపారు .జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోధూర్ గ్రామానికి చెందిన ఏడుగురు, డబ్బా గ్రామానికి చెందిన ఇద్దరికి, యామాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు గీత కార్మికులు గుర్తింపు కార్డు కొరకై జగిత్యాల జిల్లా పట్టణంలో దరఖాస్తు చేసుకోగా సోమవారం రోజున టాపింగ్ టెస్ట్నిర్వహించాడానికి మెట్పల్లి ఆప్కారి శాఖ ఎస్సై సందీప్ రావు నేతృత్వంలో గోధూర్ గ్రామానికి వచ్చి టాపింగ్ టెస్ట్ ను నిర్వహించారు. ఆ టెస్టుల్లో 9 మంది గీత కార్మికులు తమ ప్రతిభను కనపరిచారు. ఈ ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు సుభాష్ గౌడ్మాట్లాడుతుఇబ్రహీంపట్న పరిధి గ్రామాల్లో ఉన్న గీత కార్మికులు గుర్తింపు కార్డు లేకపోతే నన్నుసంప్రదించాలని కోరారు. మీకు గుర్తింపు కార్డు వచ్చేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10 కరపత్రం**

సుభాష్ నగర్‌లోని లిటిల్ స్టార్ హై స్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన "రోబోటిక్ గాల అండ్ టెక్ టోపియా" సైన్స్ ఫెయిర్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ఫెయిర్ , టెక్నాలజీ పై ఆసక్తి పెంచుకోవడం విద్యార్థులకు చాలా అవసరం అన్నారు. ఈ విధమైన ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను , పరిశోధనా ధోరణిని ప్రోత్సహిస్తాయి అని తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతకు ఇది ఒక అద్భుతమైన వేదిక అన్నారు. ఈ ఫెయిర్‌లో ప్రదర్శించిన ప్రాజెక్టులు వారి పరిశోధనా నైపుణ్యాలను మెరుగుపరిచేలా చేస్తాయి అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, యువ నాయకులు నదీం రాయి, బౌరంపేట్ కౌన్సిలర్ బాల్ రెడ్డి, సిద్ధిఖీ, యాదగిరి హరిబాబు ప్రభాకర్ హరీష్ మరియు స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ అల్తాఫ్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయురాలు ఒసమా, హెచ్ఎం స్వప్న ఇన్చార్జి సుకన్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.......

## మహా కుంభమేళకు బయలుదేరిన జమ్మికుంట వాసులు

కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 10





కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శివాలయం బొమ్మల గుడి నుండి గంగాధర్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా కుంభమేళకు బయల్దేయడం జరిగినది పట్టణంలోని విశ్వేశ్వర ఆలయం నుండి అయోధ్య ప్రయాగ శాలపీఠం చాందా మహంకాళి దేవాలయం కాశీ గయా దేవాలయాలకు దర్శనం కోసం జమ్మికుంట పట్టణం నుండి 40 మంది ప్రయాణికులతో దర్శించు యాత్రలు

1) రాంటెక్ (రామాలయం)
2) మైహర్ (శారదాదేవి శక్తిపీఠం)
3) చిత్రకూట్ (రాముని ప్రదేశం)
4) ఆలహాబాద్ (త్రివేణి సంగమం)
5) కాశి (జ్యోతిర్లింగం)
6) అయోధ్య (రామమందిరం)

బయలుదేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పంతాటి రవీందర్ తిరుమల దంపతులు గౌతమి శిరీష. సముద్రాల ఐలయ్య. మద్ది రాజన్న దంపతులు. పంతాటి పుష్పలీల. కాటం .వీరస్వామి లక్ష్మీ దంపతులు. వీరెల్లి మల్లక్క. గొట్టేముక్కుల మల్లక్క లక్ష్మి. నాల కంటి సరోజన. మాడిశెట్టి వనమాల. పంజాల సరోజన. దుంప మల్లయ్య అన్నపూర్ణ. వెంకట మల్లయ్య రాజమణి. జంగ మధు. కొండవేన సమ్మయ్య. జంగ కనకయ్య. మధుకర్ తదితరులు పాల్గొని ప్రయాణించడం జరిగినది

## పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు

కరపత్రం రామగిరి ప్రతినిధి ఫిబ్రవరి 10

రామగిరి మండలం రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు 25 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు, సీనియర్ జర్నలిస్టు పీవీ రావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీ, రాం నగర్, రత్నాపూర్ లో 30 మంది నిరుపేదలకు బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు, ఉపాధి కార్మికులకు, విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. పలువురు కేక్ లు కట్ చేసారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ను స్థానికులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్, టి.ఆర్.ఎస్ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్ రావు, బత్తిని ప్రశాంత్(రాం నగర్), మాజీ వార్డ్ సభ్యులు బొంగురాల రవి, సందవేన కుమార్, జక్కుల ఆశాలు, బొగే సతీష్,మన్నాల రాహుల్, దాసరి మల్లి, ధర్మల సాయి, మైలారం శ్రీనివాస్, ముక్కెర





సతీష్, మేకల రాంచందర్, కత్తి మహేష్, సోమరపు కనకయ్య, చెల్కల ఆదిత్య, ఓరం అనిల్, బెజ్జల ఓం ప్రకాష్, కాపర్తీ వెంకటేష్, మామిడి వీరయ్య, ఎలుక కుమార్, వేముల రాజు, కట్టేకోల ఓదెలు, ఇజ్జగిరి సంపత్, ముక్కెర మనిదీప్, పున్నం మని తేజ,బుదరపు వినయ్, కట్ట సంపత్, ముడుసు నర్సయ్య,ముక్కెర సతీష్, బుద్దుల తిరుపతి, బుద్ధుల రవి, రొడ్డ శ్రీనివాస్, తన్నీరు ప్రదీప్, ఆర్మీ సాయి , పోకిరి సత్యం . జర్నలిస్టు లు బుర్ర తిరుపతి, పొన్నం శ్రీనివాస్, చిందం రమేష్, జె.ఆర్ ప్రవీణ్, చింతం కిరణ్, చిలుక సురేష్, మల్యాల రమేష్, కాపార్తి వెంకటేష్, పోలు మదుకర్, పబ్బా మొగిలి, తదితరులు పాల్గొన్నారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియం లో వాలి వాల్ క్రీడాకారులు జర్నలిస్టు పీవీ రావు జన్మ దిన వేడుకల సందర్భంగా క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డా.బొద్దుల జగన్, సూదుల ఐలయ్య, అవునూరి శ్యామ్, పోరండ్ల శ్రీకాంత్, బుద్దుల తిరుపతి, రవి, రోడ్డా శ్రీనివాస్, తన్నీరు ప్రదీప్, ఆర్మీ సాయి పోకిరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బాలికల రక్షణకు భరోసా

**– జవహర్ నగర్ పాఠశాలలో ఆత్మ రక్షణ ప్రశిక్షణ తరగతులు ప్రారంభం**
**– ప్రధానోపాధ్యాయులు ఎమ్.డి. ఆజమొయినుద్దీన్**



“ కరుణాకర్ మల్లిగారి,కరపత్రం మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి “జవహర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం స్వీయ రక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షణ ప్రశిక్షణ కార్యక్రమం కింద ఈ తరగతులు నిర్వహిస్తున్నారు.



పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.డి. ఆజమొయినుద్దీన్ మాట్లాడుతూ, బాలికల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. బాలికలు ఎలాంటి పరిస్థితుల్లోనైనా తమను తాము కాపాడుకునేలా శిక్షణ ఇస్తామని, ఈ తరగతులు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి దోహదపడతాయని ఆయన అన్నారు. విద్యార్థులకు స్వీయ రక్షణ మెళకువలను నేర్పించేందుకు టైక్వాండో మాస్టర్ రమేష్ ను నియమించామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా టైక్వాండో మాస్టర్ రమేష్ కూడా మాట్లాడుతూ, బాలికలకు సమర్థవంతమైన స్వీయ రక్షణ పద్ధతులను నేర్పుతానని అన్నారు.

## కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్:

**– సైబర్ వారియర్ తో.... సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి:**
**– రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి:**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి రామగుండం: ఫిబ్రవరి 10 కరపత్రం**

సైబర్ నేరాల కట్టడిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ( టీఎస్‌సీఎస్‌బీ) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందనీ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి పేర్కొన్నారు.సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి పోలీసు స్టేషన్‌లో ఉన్న సైబర్ వారియర్ సిబ్బంది కి పోలీసుస్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల దర్యాప్తును తీసుకోవాల్సిన చర్యలు పై క్రోసిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తూ సిపి దిశా నిర్దేశం చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలనీ,. “సైబర్ వారియర్” అందుబాటులోకి వస్తారనీ,సైబర్ వారియర్స్ 1930 ఫోన్‌లో ఫిర్యాదులను స్వీకరించడం, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సి ఆర్ పి)లో నేరాన్ని నివేదించడం, అనుమానిత ఐడెంటిఫైయర్‌లను విశ్లేషించడం, అలాగే సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ, అవగాహనా







కల్పించడం జరిగిందని పోలీస్ స్టేషన్, టీఎస్‌సీఎస్‌బీ మధ్య సైబర్ వారియర్లు సమన్వయ కర్తలుగా పని చేస్తారని సీపీ తెలిపారు. శిక్షణ పొందిన వారు విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటారని అన్నారు.సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్ ను అందజేశారు. ప్రజలు సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు, ఎన్సీఆర్జీ పోర్టల్లో గాని, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిపై సైబర్ వారియర్స్ కు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇది వరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారని అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సీపీ సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది చిరంజీవి, నరేష్, కోటేష్ మరియు సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## మల్లన్న దేవుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి



**– పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**కరపత్రం దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

మల్లన్న స్వామి దేవుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పచ్చటి పాడి పంటలతో సిరి సంపదలతో ఉండాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్చెరు మండలం బచ్చుగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్,మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,సీనియర్ నాయకులు దశరథ రెడ్డి,వెంకట రెడ్డి, అంతిరెడ్డి,బిక్షపతి, రామచందర్,జంగారెడ్డి,గ్రామ ప్రముఖులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఫామ్ హౌస్ కే పరిమితమైన కెసిఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు

**– ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్– బీజేపీ దోస్తీ**
**తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్–**
**–టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్–**

**గజ్వేల్ ఫిబ్రవరి 10, కరపత్రం**

గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ –4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు మీడియా సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులతో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు , యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ

ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాం హౌస్ లో సేద తీరుతున్న స్థానిక ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్– బీజేపీ దోస్తీ తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బిఆర్ఎస్– బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయి పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి మద్దతిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ



ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు బీజేపీ 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్ లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహించడం జరిగింది కుల గణన సర్వే తో దేశానికి ఆదర్శంగా నిలిచాం పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించాం.కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడు బిఆర్ఎస్ లో కేటీఆర్ కవిత – హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోంది బీసీల గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది కుల గణన సర్వేలో పాల్గొనని కేటీఆర్ ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చింది నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోంది మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చాం సీఎం రేవంత్, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ,వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్,జంగం,రమేష్ గౌడ్,సమీర్ , సురేష్, బాల్ గౌడ్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు